## బాక్స్ డ్రైన్‌ను నిర్మించాలి



డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ మురుగేష్

**మల్కాజిగిరి, మే 15:** బాక్స్ డ్రైన్లను నిర్మిస్తేనే వరద ముప్పును శాశ్వతంగా అరికట్టాలని మాజీ కార్పొరేటర్ మురుగేష్ అన్నారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డికి రాబోయే వర్షాకాలంలో ఎన్ ఎండీసీ, శిర్డీనగర్, అనంత సరస్వతి నగర్, సిఫిల్ కాలనీలు వరద ముప్పు గురికాకుండా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ మురుగేష్ వినతి పత్రం అందజేశారు. సత్తిరెడ్డి కాలనీ వద్ద బాటిల్ నెక్ సవరించడానికి తార్నాక డివిజన్ లక్ష్మీనగర్‌లో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్‌ను సత్తిరెడ్డి కాలనీ పొడిగించి ముంపు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. డిప్యూటీ మేయర్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ గౌడ్, సుభాష్, రామ్మోహన్, గోపీనాథ్, శ్రీనివాస్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**మేడ్చల్, మే 15:** ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెను పోస్టర్‌ను గురువారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ ఎంపీ నరేశ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 75 వేల మంది మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఫిక్డ్స్ పే తదితర పద్ధతుల్లో పని చేస్తున్నారన్నారు. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. పని పరిస్థితులలో మార్పులు, ట్రేడ్ యూనియన్ హక్కులు హరించడం, శ్రమ దోపిడీని తీవ్రతరం చేసి కార్పొరేట్ల లాభాపేక్ష నెరవేర్చడం కోసం పాలకులు పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ తీరును ప్రతిఘటించేందుకు సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు మల్లేష్, మామిండ్ల మల్లేష్, లక్ష్మారెడ్డి, గోటిముకుల రాజు, స్వామి, సురేష్, రవి, శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి రవి, రమేష్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ మండల కార్యదర్శి నరేశ్, కార్మికులు

# బండారి రాజిరెడ్డి సేవలు మరువలేనివి



బండారి రాజిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి, తదితరులు



బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మల్లాపూర్, మే 15:** ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సంతాప సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హమాలీ శ్రీనివాస్, రెడ్డి సంఘం నాయకులు కాసం రాజిరెడ్డి , ధర్మారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్:** మాజీ ఎమ్మెల్యే దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి హబ్సిగూడలోని మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి నివాసంలో గురువారం మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోపలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్యం నిర్వహణకు ప్రజలు సహకరించాలి

- భవానీనగర్ కాలనీవాసులతో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ముఖాముఖి
- స్టార్మ్‌వాటర్ డ్రెయిన్, శానిటేషన్ సమస్యలు తీర్చాలని కాలనీవాసుల విజ్ఞప్తి



ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్‌కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, పాల్గొన్న అడిషనల్‌కమిషనర్ రఘు ప్రసాద్, డీసీ జగన్

**కాప్రా, మే 15:** కాలనీలో పారిశుధ్యం సక్రమ నిర్వహణకు కాలనీ ప్రజలు పారిశుధ్య విభాగానికి సహకరించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ప్రజలను కోరారు. బుధవారం జవహర్‌నగర్ పర్యటనకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంగా ఇదే దారిలోని ఏఎస్ రావునగర్ డివిజన్ భవానీనగర్ కాలనీలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో ఎగువనుంచి వచ్చే వర్షపునీరు కాలనీలో నిలువడం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నామని, ఇందుకోసం స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌లను నిర్మించాలని, పారిశుధ్య విభాగంలో ఖాళీలను భర్తీ చేయాలని కాలనీ ప్రతినిధులు కమిషనర్‌కు విజ్ఞప్తి చేయగా దీనిపై సర్కిల్ డీసీ జగన్, ఈఈ నాగేందర్ తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ మాట్లాడుతూ పారిశుధ్య విభాగంలో ఖాళీగా ఉన్న స్థానాలను రక్తసంబంధీకులనుంచి భర్తీ చేసేందుకు ప్రభుత్వం నుంచి ఇటీవలే ఆదేశాలు జారీ అయ్యాయని, త్వరలో ఖాళీగా ఉన్న స్థానాల్లో సిబ్బందిని భర్తీ చేయనున్నట్టు తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు లేకుండా, భవానీనగర్ కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కాలనీ మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలపై కాలనీ అధ్యక్ష కార్యదర్శులు వి.శేఖర్, శ్రీరాములు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, డీసీ జగన్, ఈఈ నాగేందర్, ఏఎంఓహెచ్ డాక్టర్ మధుసూధన్‌రావు, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు స్థానికులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న అలియాబాద్ గ్రామ పద్మశాలి నేతలు

**శామీర్ పేట్, మే 15 :** అలియాబాద్ గ్రామంలోని శ్రీ మార్కండేయ సహిత శివ పంచాయతన ప్రతిష్ఠాపన మహోత్సవానికి రావాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే మల్లారెడ్డిని అలియాబాద్ పద్మశాలి సంఘం సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. శుక్రవారం ఉదయం 8:17 గంటలకు ప్రతిష్ఠాపన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పడిగే రవీందర్, అనుమండ్ల విజయ్, సామల నర్సింలు, బొమ్మ శ్రీహరి, మధు, నారా వినోబా, పడిగే రమేష్, జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.

### దశలవారీగా నిధులు కేటాయించి

## అభివృద్ధి పనులు చేపడుతాం



చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలు తెలుసుకుంటున్న ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్‌పాటిల్, డీసీ జగన్‌నాయక్, అధికారులు

**చర్లపల్లి, మే 15:** జీహెచ్‌ఎంసీ పరిధిలోని అభివృద్ధి పనులకు దశలవారీగా నిధులు కేటాయించి పనులు చేపడుతామని జీహెచ్ ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్‌పాటిల్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, నెహ్రూనగర్, సాయినగర్, వాసవిశివనగర్, వైష్ణవి కాలనీ, సోనియాగాంధీనగర్, సాయికృష్ణ కాలనీ, లోకమాత కాలనీ తదితర ప్రాంతాల్లో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్‌నాయక్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కాలనీల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేపడుతామన్నారు. అదేవిధంగా కాలనీల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించనున్నామని, కాలనీలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ స్వరూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరక్టర్ బాల్‌రెడ్డి, నాయకులు ప్రభుగౌడ్, రాజుగౌడ్, భానుచందర్, అబ్బయ్యలతో పాటు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిశీలన

**కీసర,మే 15:** దమ్మాయిగూడ మున్సిపాల్టీ కార్యాలయంలో రాజీవ్ యువవికాసం సంబంధించిన దరఖాస్తుల పరిశీలిస్తున్నారు.దమ్మాయిగూడ మున్సిపాల్టీకి చెందిన బిల్ కలెక్టర్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి దరఖాస్తుదారులందరు కుల, ఆదాయ, రేషన్‌కార్డు, ఆధార్, పాన్ కార్డులను తీసుకురమ్మని చెప్పడంతో దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డు కార్యాలయాల్లోని దరఖాస్తు దారులు మున్సిపాల్టీ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. మున్సిపాల్టీ పరిధిలో సుమారు 15000వేల మంది దరఖాస్తు చేసుకొన్నట్లు అధికారులు తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**మేడ్చల్ కలెక్టరేట్, మే 15:** కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి 10వ తరగతిలో 7 జీపీఏ, ఆ పైన పొందిన ప్రభుత్వ, ఎయిడెడ్, గురుకుల, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులు ఆన్ లైన్‌లో ఈనెల 17 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. telanganaepass.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 5న ప్రకటిస్తారని, విద్యార్థుల సర్టిఫికెట్లను జూన్ 10న పరిశీలిస్తారని అన్నారు.

## బొడ్రాయి ఉత్సవాల నిర్వహణకు సహకరించాలి



ఘట్‌కేసర్‌లో బొడ్రాయి ఉత్సవాలకు విరాళం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు.

**ఘట్ కేసర్,మే15:** ఘట్‌కేసర్ గ్రామ బొడ్రాయి నాభిశిల మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మాజీ ఎంపీపీ, ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఘట్‌కేసర్ గ్రామ బొడ్రాయి నాభిశిల మహోత్సవం ప్రారంభమైనందున ప్రతి ఒక్కరూ విరాళాలు అందజేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముందుకు రావాలన్నారు. ఘట్‌కేసర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బర్ల కిష్టయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం తరపున రూ. 50 వేల నగదు ఉత్సవ కమిటీ సభ్యులు రాజబోయిన యాదగిరి యాదవ్, బండారి శ్రీనివాస్ గౌడ్, సార శ్రీనివాస్ గౌడ్‌లకు అందజేశారు. అన్ని కులాలు, గ్రామ పెద్దలు ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ ముదిరాజ్, శ్రీశైలం,ఆంజనేయులు, ఐలయ్య, వెంకట్, రవీందర్ ముదిరాజ్, సంఘం నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, బలరాధాకృష్ణ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

### ఉత్తమ అధికారి జియావుద్దీన్



జియావుద్దీన్‌ను సన్మానిస్తున్న సిబ్బంది.

**ఘట్‌కేసర్, మే 15:** విధి నిర్వహణనే కర్తవ్యంగా క్రమ శిక్షణతో పని చేసి అందరి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి మహ్మద్ జియావుద్దీన్ అని డిప్యూటీ సీఈఓ తిరుపతమ్మ, బి.మీనా అన్నారు. సికింద్రాబాద్ లోని ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్(ఫైనాన్స్)గా పని చేస్తున్న ఘట్‌కేసర్‌కు చెందిన మహ్మద్ జియావుద్దీన్ అకౌంట్స్ అధికారిగా పదోన్నతి పొంది కరీంనగర్‌కు బదిలీ కావటంతో వీడ్కోలు సమావేశం ఘట్‌కేసర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోకార్యాలయ సిబ్బంది స్వామి, వెంకటయ్య, శ్రీశైలం, నిరంజని, అబ్బయ్య, సత్తయ్య, చారి, విష్ణు దాసు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం



వివేక్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**రామంతాపూర్, మే 15:** రామంతాపూర్ డివిజన్‌లోని వివేక్‌నగర్‌లో సంక్షేమ సంఘం నూతన కమ్యూనిటీ హాల్‌ను గురువారం డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు అశోక్ రాజా, కోశాధికారి మురళీధర్ చారి, ఉపాధ్యక్షులు సాయినాథ్, జగదీష్, అరుణ, సంతోష్, పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సు దగ్ధం

**మేడ్చల్, మే 15 :** ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం....సిద్దిపేట జిల్లా బండమైలారం నుంచి కొంపల్లికి వెళ్తున్న బస్సు మేడ్చల్ ఐటీఐ వద్ద రాగానే ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును పక్కకు నిలిపివేశాడు. చూస్తుండగానే క్షణాల్లో బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కాగా బస్సు దగ్ధమైనట్టు డ్రైవర్ తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శకట సిబ్బంది మంటలను ఆర్పివేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద ఘటనను పరిశీలించి, వివరాలు సేకరించారు.

## రోడ్డుపై వర్షం నీరు తొలగింపు

**ఉప్పల్, మే 15 :** ఉప్పల్ నల్ల చెరువు కట్ట వద్ద సిటీ న్యూరో దవాఖాన ప్రాంతంలోని రోడ్డుపై గుంతలో వర్షం నీరు నిలిచిపోవడం వల్ల ఘటేకేసర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బందిగా మారింది. రోడ్డులో నీరు నిలవడంతో వాహనాలు నెమ్మదిగా వెళ్తుండడంతో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. దీనిపై స్పందించిన ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని గురువారం యంత్రం సాయంతో వర్షం నీటిని తొలగించి, ట్రాఫిక్ సాఫీగా సాగేలా చేశారు. దీంతో వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ పోలీసుల తీరుపై ప్రశంసలు తెలియజేస్తున్నారు.



వర్షం నీటిని తొలగింపు పనులు చేపడుతున్న ట్రాఫిక్ పోలీసులు

## దీక్షకు స్పందించని అధికారులు



ఎనిమిది రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న జనప్రియనగర్ ఫేజ్5 బాధితులు

**మాదాపూర్, మే 15:** కాలనీకి జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తీరని అన్యాయం చేశారు. నిర్లక్ష్యంతో నేడు కాలనీలోని 650 ప్లాట్స్ యాజమానులం రోడ్డున పడ్డాం. కాసులకు కక్కుర్తి పడి మాకు అన్యాయం చేశారని జనప్రియ నగర్ ఫేజ్ – 5 యాజమానుల ఆరోపణ.. అంబేద్కర్‌నగర్ కాలనీ ఫేజ్ –5 కి ఆనుకొని ఉండటంతో కాలనీ వాసులు ఫేజ్ –5 కాలనీకి చెందిన రోడ్డును చూపి భవన నిర్మాణాలకు అనుమతులు తీసుకోవడంతో బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు అంబేద్కర్‌నగర్ వాసులు ఇచ్చిన కాసులకు కక్కుర్తి పడి ఫేజ్ – 5 యాజమానులకు శోకాన్ని మిగిల్చారని బాధితులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా చేపట్టిన నిరసన దీక్ష గురువారం 8 వ రోజుకు చేరుకున్నది. అంబేద్కర్ నగర్ వాసులు చేసేది చేసి నిరసన దీక్ష చేపడితే చోద్యం చూస్తున్నారని వాపోయారు. అధికారులు స్పందించి ఫేజ్ – 5 యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంకా చలనం రాలేదని, దీక్షను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. కార్యక్రమంలో జనప్రియ నగర్ ఫేజ్ – 5 ప్లాట్ యాజమానులు పాల్గొన్నారు.

## మెరుగైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల డీన్ డా. గోవర్ధన్

**దుండిగల్ :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, నాగులూర్‌లో గురువారం రైతులకు రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మెరుగైన యాజమాన్య పద్ధతులు, పంట అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి వ్యవసాయ కళాశాల డీన్ డా.ఎం.గోవర్ధన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పాడి పంట, సమగ్ర వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఐబీటీ డైరెక్టర్, సీనియర్ ప్రొ. డా. సి.వి.సమీర్ మాట్లాడుతూ.. నూతన వంగడాల వినియోగం, చీడపీడల నుంచి తట్టుకునే విధానాలను వివరించారు. శాస్త్రవేత్త డా. కే శైలజ మాట్లాడుతూ.. భూసార పరీక్ష ఉద్దేశ్యం ,మట్టి నమూనాల పరీక్షలు, ఆవశ్యకతను వివరించారు. సేంద్రియ ఎరువుల వాడకం, జీవన ఎరువుల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్సీ యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

### హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్మెంట్ కోర్సుల (బీహెచ్‌ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

### వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

### బీఈ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్ష ఫీజు స్వీకరణ

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని విభాగాల బీఈ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలిపోయిన వారికి వన్ టైమ్ చాన్స్ కల్పించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఓయూ అకాడమిక్ సెనేట్ స్టాండింగ్ కమిటీ అనుమతించిందని చెప్పారు. 2000 సంవత్సరం తరువాత ఆయా కోర్సుల్లో చేరిన వారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. ఈ కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్ష ఫీజును ఈ నెల 24వ తేదీలోగా, రూ.200 అపరాధ రుసుముతో కలిపి 27వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్ష ఫీజుతో పాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్ష విధానంలోనే వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.omania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## సరస్వతీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**కాప్రా/మేడ్చల్, మే 15 :** కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు మేడ్చల్,కుషాయిగూడ డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మేడ్చల్, కుషాయిగూడ డిపో మేనేజర్లు మహేష్‌కుమార్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి 26వ తేదీ వరకు బస్సులు నడుస్తాయన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు ప్రత్యేక మెట్రో డీలక్స్ బస్సు ప్రారంభం అవుతుందని, మరుసటి రోజు తెల్లవారు జామున 3 గంటలకు అక్కడి చేరుకొని, తిరిగి ఉదయం 9 గంటలకు బయల్దేరుతుంద న్నారు. టిక్కెట్లు బస్సులో, ఆన్లైన్‌లో www.tgsrtc.in వెబ్ సైట్ నుంచి పొందవచ్చన్నారు. వివరాలకు 9110505820, 96035 49388 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని డీఎం కోరారు. చార్జీలు పెద్దలకు రూ. 790, పిల్లలకు రూ.590 ఉంటాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులకు డీఎంలు విజ్ఞప్తి చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మేడ్చల్, మే 15 :** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...డబిల్‌పూర్ గ్రామ పరిధిలో ఉన్న శ్రీరామ్‌స్పిన్నింగ్ మిల్‌కు సమీపంలో ఉన్న చెట్ల పొదల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు గుర్తించిన స్థానికులు బుధవారం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## బీఈ చివరి సెమిస్టర్ పరీక్ష ఫీజు స్వీకరణ

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ చివరి సెమిస్టర్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ) ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) చివరి సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఈ నెల 24వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 27వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్ సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## 17న అల్వాల్ ఐటీఐలో జాబ్‌మేళా

**మేడ్చల్ కలెక్టరేట్, మే 15:** అల్వాల్ ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 17న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పూర్తి చేసిన వ్యక్తులకు అప్రెంటిస్ షిప్ ఉంటుందని,ఎంప్లాయిమెంట్ www.employment.telangana.gov.inలో పేర్లు నమోదు చేసుకొని కార్డు పొందాలని సూచించారు. వివరాలకు ఫోన్ నంబర్లు 9059529377, 9000385863, 7386809422, 9866465024, మెయిల్ ఐడీః rajsekhar<bha>@</bha>yskinfotech.com సంప్రదించాలని అన్నారు.

**PUBLIC NOTICE**
**LOST OF DOCUMENTS**

The General Public hereby informed that my Client **MANGA LAKSHMAN, S/o M BIKSHAPATHI,** aged about 33 years, R/o H.No. 2-8-51, Bharat nagar, Uppal Mandal, Medchal Malakjgiri Dist-39. My client Is absolute owner and possessor of the open plot bearing No.452 land admeasuring 150 sq.yds or 125 Sq.mtrs. In Survey Nos.1 to 40, 282 to 368, 369(p) 370 to 373, 374(p) 375 to 387, 395 to 401, 454, 456 to 459, 505(p) 510 to 564, situated at HMDA Layout, Uppal Bagayath under GHMC, Uppal Mandal, Medchal Malkajgiri Dist. My client has been lost Original Link document together with other articles, while my client house renovation one month back on 12/04/2025, vide Sale Deed Doct. No. 380/2019, dt. 08/01/2019 SRO at Uppal. If anybody found document please return back to my client and pay rewards.

Dt: 15.05.2025

Sd/- **V.MALLESHAMU**
Advocate, Uppal
TS. Enrol. No. 1000/2002.
**Mobile:9848483541, 9133330332.**

**IN THE COURT OF THE HON'BLE JUDGE, FAMILY COURT-CUM-ADDL. DIST COURT AT KARIMNAGAR**
**F.C.O.P.No. 21 OF 2022**

Between:-
**Chennojwala Laxmana Swamy** ...Petitioner
AND
**Chennojwala @ Sriperambadur Soujanya** ...Respondent

To,
**Chennojwala @ Sriperambadur Soujanya, W/o. Laxmana Swamy, (D/o. Purushotham),** age: 40 years, Occ: Asst. Professor, R/o. Flat No. 104, Sri Bhavani Residency, Behind Volvo Service Center, Bachupalli village of Medchal Malkajigiri district, erstwhile Rangareddy dist.

Whereas the above-named petitioner has filed the above Restitution conjugal rights (Section 9 of HM Act) against you. Notice was sent to you, but you have avoided receiving the same. The case is posted to 21-5-2025 at 10:30 A.M. for your appearance. Therefore, you are hereby directed to appear before the above said court on the said date time in person or throaty a pleader.

In default of your appearance, the mater will be heard determined in your absence.

**// By Order of the Family Court, Karimnagar //**
(As per the orders in IA No. 156 of 2025 dated: 20-02-2025)
Sd/- **Raju Nunavath,** Advocate
H.No. 8-1-553, Vinayakanagar, Kattarampur, Karimnagar. Cell: 95735 95959